సీఎం రేవంత్‌రెడ్డికి రాఖీ కడుతున్న మేయర్ గుండు సుధారాణి

సీఎం రేవంత్‌రెడ్డికి రాఖీ కట్టిన మేయర్

వరంగల్, ఆగస్టు 19 : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మేయర్ గుండు సుధారాణి రాఖీ కట్టారు. సోమవారం హైదరాబాద్‌లోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఆమె సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. రాఖీ పౌర్ణమి సోదర అనుబంధానికి ప్రతిరూపంగా నిలుస్తుందని అభివర్ణించారు.

ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

హసన్‌పర్తి, ఆగస్టు 19 : ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన హసన్‌పర్తిలో జరిగింది. సీఐ చేరాలు కథనం ప్రకారం.. హసన్‌పర్తికి చెందిన పిట్టల రమేశ్ (52) చేపలు పట్టి జీవిస్తుండేవాడు. కొద్ది రోజులుగా మద్యానికి బానిసయ్యాడు. ఎవరు చెప్పినా వినిపించుకోకుండా ప్రతి రోజు మద్యం తాగి తరచూ గొడవ పడేవాడు. సోమవారం మద్యం మత్తులో రమేశ్ తన భార్య కవితతో గొడవ పడ్డాడు. తర్వాత భార్య కవిత హసన్‌పర్తి చెరువు కట్ట వద్ద చేపలు విక్రయించడానికి వెళ్లింది. ఈ క్రమంలో మనస్తాపానికి గురైన రమేశ్ ఇంట్లో ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకున్నాడు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా, వారు ఇంటికి వచ్చి చూసేసరికి రమేశ్ మృతి చెందాడు. కుమారుడు అజయ్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్ట్‌మార్టమ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

తాటి చెట్టు పైనుంచి పడి గీత కార్మికుడి మృతి

సదానందం(ఫైల్)

హసన్‌పర్తి, ఆగస్టు 19 : ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుంచి పడి గీత కార్మికుడి మృతి చెందిన ఘటన జయగిరిలో జరిగింది. సీఐ చేరాలు కథనం ప్రకారం.. మండలంలోని జయగిరికి చెందిన జనగాని సదానందం (55) సోమవారం ఉదయం తాటి చెట్టు ఎక్కి కమ్మలు చుట్టూ పడుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడ్డాడు. ఈ ఘటనలో సదానందం అక్కడి కక్కడే మృతి చెందాడు. కాగా, అటుగా తాటి చెట్టు ఎక్కడానికి వచ్చిన తాళ్లపల్లి భీమయ్య తాటి చెట్టు కింద పడి ఉన్న సదానందంను గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. దీంతో కుటుంబ సభ్యులు వచ్చి చూసే సరికి అప్పటికే మృతి చెందాడు. అతడికి కుమారుడు, కూతురు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.

NT-325790-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

కాళోజీ కళాక్షేత్రం పనులు త్వరగా పూర్తి చేయాలి

- గ్రీవెన్స్ అర్జీల పరిష్కారంపై దృష్టి పెట్టాలి
- టీజీ ఐపాస్ దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేయాలి..
- కలెక్టర్ ప్రావీణ్య

కళాక్షేత్రం వద్ద సిబ్బందికి సూచనలు ఇస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ, ఆగస్టు 19 : కాళోజీ కళాక్షేత్రం పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ప్రావీణ్య అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులను ఆదేశించారు. సోమవారం బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులను కలెక్టర్ గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ఈఈ భీంరావు, కుడా పీవో అజిత్‌రెడ్డి పాల్గొన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు వివిధ సమస్యలపై 15 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ, వైద్యారోగ్యం, ఎంపీడీవో ఆఫీసులకు సంబంధించిన దరఖాస్తులు ఎక్కువగా ఉన్నాయి. కలెక్టర్ ప్రావీణ్య వచ్చిన బాధితుల నుంచి వినతులు స్వీకరించారు. కాగా, గ్రీవెన్స్‌లో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్‌వో గణేశ్, పరకాల ఆర్డీవో నారాయణ పాల్గొన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా కలెక్టర్ సోమవారం సుబేదారిలోని బాలికల సదనాన్ని సందర్శించారు. బాలికలు కలెక్టర్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. పిల్లలకు నోటు పుస్తకాలు, బ్లాంకెట్స్, ఫ్రూట్స్ పంపిణీ చేశారు. అనంతరం సదనంలో విద్యార్థినులకు అందిస్తున్న సేవలు, వసతి వివరాలు, ప్రస్తుతం ఆశ్రయం పొందుతున్న వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వేకేన్సీ వివరాలు అందిస్తే ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన ఉద్యోగులను నియమించాలని జిల్లా సంక్షేమ అధికారి, సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, సూపరింటెండెంట్ కల్యాణి, జిల్లా బాలల పరిరక్షణ ఇన్‌చార్జి అధికారి ప్రవీణ్ కుమార్, యూడీసీ వెంకట్‌రాం, సింధు రాణి, డీవీ యాక్ట్ కౌన్సిలర్ పావని, మౌనిక, సతీశ్ కుమార్, సునీత, నగేశ్, చైతన్య, సీత, శ్రీలత, గౌతమి, త్రివేణి పాల్గొన్నారు. అలాగే టీజీ-ఐపాస్ పథకంలో భాగంగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులకు త్వరగా అనుమతులు జారీ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. టీ- ప్రైడ్ పథకంలో భాగంగా 15 మంది ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు అనుమతులు మంజూరు చేశామని, వీరికి రూ.46. 49 లక్షల సబ్సిడీ మంజూరు చేసినట్లు తెలిపారు. టీజీ -ఐపాస్ పథకం ద్వారా 43 యూనిట్లు 71 అనుమతుల కోసం దరఖాస్తులు రాగా, 51 అనుమతులు వచ్చాయని, ఈ యూనిట్లు రూ.40.22 కోట్లతో ఏర్పాటు చేయడానికి అనుమతులు మంజూరు చేశామని, ఈ యూనిట్ల ద్వారా 480 మందికి ఉపాధి కల్పించామని పేర్కొన్నారు. అనంతరం ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వడ్రంగి, కమ్మరి, కంసాలి, మోచీలు, తాళాలు ఇతర మరమ్మతులు చేసేవారు, బీట కమ్మరి, అవశలి, కుమ్మరి, మేదరి, ఉప్పరి, పొరకలు, ఎరుకలి, బొమ్మలు చేసేవారు, చాకలి, మంగలి, పూలల్లేవారు, దర్జీ ఇంకా చేపలు పట్టే బెస్తవారు ఇలా మొత్తం18 కులవృత్తుల వారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. జిల్లా పంచాయతీ, మెప్మా, మున్సిపల్ అధికారులు ఈ పథకంపై ప్రజలలో అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాల్లో అర్హులైన వారందరూ సీఎస్సీ(కామన్ సర్వీస్ సెంటర్) ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం నవీన్ కుమార్ పాల్గొన్నారు.

నిందితుల అరెస్టు చూపుతున్న ఎస్సై ప్రమోద్

మోటరు, కాపర్ వైర్ దొంగల అరెస్టు

శాయంపేట, ఆగస్టు 19 : కరెంటు మోటర్లు, కాపర్ వైర్ చోరీలకు పాల్పడుతున్న ఐదుగురిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై ప్రమోద్ కుమార్ సోమవారం తెలిపారు. స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ.. మండలంలోని జోగంపల్లి గ్రామ శివారులోని రైతులు వారి పంట పొలాలకు కెనాల్‌లో వేసుకున్న కరెంటు మోటర్లు, సాయి దత్త క్రషర్‌లో కాపర్ వైర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు పోలీసులకు ఫిర్యాదు వచ్చింది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో పెట్రోలింగ్ చేస్తుండగా ఆటోలో ఐదుగురు వ్యక్తులు వెళ్తూ, పెట్రోలింగ్ వాహనాన్ని చూసి వెనక్కు తిప్పుకునే క్రమంలో పట్టుకున్నారు. తనిఖీ చేయగా ఆటోలో 4 ఎలక్ట్రిక్ మోటర్లు, 10 కిలోల కాపర్ వైరు, ఇనుప సామగ్రి లభించించినట్లు ఎస్సై తెలిపారు. మండలంలోని పెద్దకోడెపాకకు చెందిన ఆటో డ్రైవర్ గోవిందు వెంకటేశ్, మంద భద్రయ్య, పరకాల మండలం వెల్లంపల్లికి చెందిన కూలీలు దుర్గాభవానీ, కుంభం అరుణ, కండెల లక్ష్మిని విచారించగా, జోగిలంపల్లి శివారు, సాయి దత్తత క్రషర్‌లో దొంగలించినట్లు అంగీకరించారు. సామగ్రిని స్వాధీనం చేసుకుని, ఐదుగురిని అరెస్ట్ చేసి, కోర్టులో హాజరుపర్చగా జడ్జి 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్సై వివరించారు.

రేషన్ బియ్యాన్ని చూపిస్తున్న ఎస్సై శ్రీనివాస్

రేషన్ బియ్యం పట్టివేత

ఐనవోలు, ఆగస్టు 19 : అక్రమంగా నిల్వ చేస్తు న్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై పస్తం శ్రీనివా స్ తెలిపారు. మండలంలోని పంథిని శారద పౌల్ట్రీ ఫారం లో అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ ఉన్నట్లు వచ్చిన సమాచారం మేరకు పోలీసు సిబ్బందితో కలిసి సోదాలు నిర్వహించారు. సోదాల్లో సుమారు 15 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నట్లుగా తెలిపారు. రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చి బియ్యాన్ని పోలీసు స్టేషన్‌కు తరలించి, పౌల్ట్రీ యాజమానిపై కేసు నమోదు చేసిన్నట్లు చెప్పారు. సోదాల్లో పోలీసులు శ్రీనివాస్, హేమకుమార్ ఉన్నారు.

మహిళ ల రక్షణకు కొత్త చట్టం తీసుకురావాలి

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

వరంగల్ చౌరస్తా, ఆగస్టు 19 : కొల్‌కతాలో జరిగిన ఘటనను దృష్టిలో ఉంచుకొని మహిళలు, వైద్యుల రక్షణకు కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎంజీఎం దవాఖానలోని గాంధీ విగ్రహం ఎదుట కాకతీయ మెడికల్ కళాశాల విభాగం జూనియర్ డాక్టర్లు నిర్వహిస్తున్న ఆరో రోజు నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జూనియర్ డాక్టర్ల ఆందోళనకు మద్దతు తెలియజేశారు. 'అభయాకీ భాయ్' కార్యక్రమంలో ఆయన పాల్గొని వైద్యవిద్యార్థినిలతో రాఖీ కట్టించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ మురళి, ఆర్ ఎంవోలు, విభాగాధిపతులు, పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ వినతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

అర్జీలు స్వీకరించిన వింగ్ అధికారులు

వరంగల్, ఆగస్టు 19 : బల్దియా గ్రీవెన్స్‌లో వచ్చిన వినతులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని వింగ్ అధికారులు అన్నారు. సోమవారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో వింగ్ అధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. గ్రీవెన్స్‌కు వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారులకు విన్నవించారు. కాలనీలలో రోడ్లు, డ్రైనేజీలు లేక పడుతున్న ఇబ్బందులను బాధితులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా ఆక్రమ నిర్మాణాలపై గ్రీవెన్స్‌లో అధిక ఫిర్యాదులు వచ్చాయి. హనుమకొండ రాఘవేంద్రనగర్ ఫేజ్-2 రోడ్ నంబర్-2లో రెండు కల్వర్టుల వరకు సీసీ రోడ్డు, డ్రైనేజీలు నిర్మించాలని కాలనీ వాసులు అధికారులకు వినతి పత్రం అందజేశారు. భద్రకాళీ బండ్ కాపువాడ ప్రాంతంలో కొత్తగా వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కాలనీ అభివృద్ధి కమిటీ అధికారులను కోరారు. గ్రీవెన్స్‌కు 33 వినతులు వచ్చాయి. టౌన్‌ప్లానింగ్ విభాగానికి 18, ఇంజినీరింగ్ విభాగం 9, ప్రజారోగ్యం 4, పన్నుల విభాగానికి 2 వినతులు వచ్చాయి. గ్రీవెన్స్‌లో ఎస్ఈ రాజయ్య, డీసీపీ రవీంద్ర రాడ్‌కర్, డిప్యూటీ కమిషనర్ రవీందర్, డీఎఫ్‌వో శంకరలింగం, వెటర్నరీ డాక్టర్ గోపాల్‌రావు, ట్యాక్సేషన్ అధికారి బిర్రు శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాధితుల నుంచి వినతులు స్వీకరిస్తున్న బల్దియా అధికారులు

పెండింగ్ రైల్వే ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలి

జీఎంతో సమావేశమైన వరంగల్ ఎంపీ కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

హనుమకొండ, ఆగస్టు 19 : వరంగల్ పార్లమెంట్ పరిధిలోని పెండింగ్ రైల్వే ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని కోరుతూ వరంగల్ ఎంపీ కడియం కావ్య, స్టేషన్ ఘన్‌పూర్ కడియం శ్రీహరి సోమవారం దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్‌కు అందజేశారు. వరంగల్, కాజీపేట రైల్వే స్టేషన్లలో ప్రజల రాకపోకల దృష్ట్యా ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, ఎస్కలేటర్లతో కూడిన మరో రెండు ప్లాట్ ఫారమ్‌లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కాజీపేట టౌన్ స్టేషన్‌ను పూర్తి స్థాయి స్టాపింగ్ స్టేషన్‌గా మార్చేందుకు కృషి చేయాలని అభ్యర్థించారు. కాజీపేటలో రైల్వే సబ్-డివిజనల్ హాస్పిటల్‌ను ప్రారంభించేందుకు మరిన్ని నిధులు కేటాయించాలని కోరారు. రైల్వే జనరల్ ఇన్‌స్టిట్యూట్, ఉద్యోగుల రిక్రియేషన్ క్లబ్ కొత్త భవనం ఏర్పాటుతో పాటు కమ్యూనిటీ హాల్ అభివృద్ధి చేయాలన్నారు. స్టేషన్ ఘన్‌పూర్‌లో పద్మావతి ఎక్స్‌ప్రెస్ రెగ్యులర్‌గా ఆగేలా చూడాలని కోరారు. నష్కల్ నుంచి హసన్‌పర్తి, నష్కల్ నుంచి చింతలపల్లి, వరంగల్ నగరం గుండా వెళ్లే రైల్వే బైపాస్‌ల అలైన్‌మెంట్‌లో మార్పు చేయాలన్నారు. కాజీపేటలో కొత్త రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కాగా, రైల్వే సబ్ డివిజన్ ఆస్పత్రి అభివృద్ధి పనులకు రూ. 1.75 కోట్లు మంజూరు చేసినట్లు ఎంపీ, ఎమ్మెల్యే తెలిపారు. అన్ని విషయాలపై సమీక్షించి, తక్షణ చర్యలు చేపడతామని జీఎం హామీ ఇచ్చారని చెప్పారు.

జీఎం అరుణ్‌కుమార్ జైన్‌తో కడియం కావ్య, కడియ శ్రీహరి

ప్రతి విద్యార్థి విజయం కోసం కృషి చేయాలి

నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 19 : ప్రతి విద్యార్థి విజయం కోసం కృషి చేయాలని వరంగల్ నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి అన్నారు. సోమవారం నిట్ ఆడిటోరియంలో మొదటి సంవత్సరం బీటెక్ విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. బీటెక్ మొదటి సంవత్సరంలో చేరిన సుమారు 1100 మంది విద్యార్థులు ఈ ఓరియంటేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి మాట్లాడుతూ.. క్యాంపస్‌లో అందిస్తున్న సేవలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం డీన్లు, విభాగాధిపతులు, చీఫ్ వార్డెన్ విద్యార్థులతో మాట్లాడి సౌకర్యాలపై అవగాహన కల్పించారు. ఇన్‌స్టిట్యూట్ సౌకర్యాలు, విధానాలను విద్యార్థులకు పరిచయం చేయడానికి ఐదు రోజుల పాటు షెడ్యూల్ చేసిన ఇండక్షన్ ప్రోగ్రామ్ మంగళవారం నుంచి ప్రతిరోజూ సాయంత్రం 4.30 నుంచి 6.30 గంటల వరకు కొనసాగుతుందన్నారు. 22న ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్(ఏఐసీటీఈ) నేషనల్ ఇండక్షన్ డే 5.0 నిర్వహిస్తుందన్నారు. రవిశంకర్ ఆర్ట్ ఆఫ్ లివింగ్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తారని, 23న ఆర్ట్ ఆఫ్ లివింగ్ క్యాంపస్‌లోవిద్యార్థులకు సెషన్ ఉంటుందన్నారు. ఇండక్షన్ ప్రోగ్రాం 24న ముగుస్తుందని తెలిపారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి

ఆత్మీయ వేడుక రాఖీ

జిల్లా వ్యాప్తంగా ఘనంగా రక్షాబంధన్

నమస్తే నెట్‌వర్క్ : జిల్లావ్యాప్తంగా రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆడబిడ్డలు తమ అన్నదమ్ములకు రాఖీ కట్టి చల్లంగ ఉండాలని దీవించారు. సోదరులు కష్టసమయాల్లో తోడుగా ఉంటామని బాస చేసి తమ అక్కాచెల్లెళ్లకు కానుకలు ఇచ్చారు. హనుమకొండలోని ప్రజాభవన్ (క్యాంప్ కార్యాలయం)లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి మల్లికాంబ మనోవికాస కేంద్రం చిన్నారులు (చెవిటి,మూగ) రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. నగరంలోని ఇందిరానగర్‌లో మాజీ డిప్యూటీ మేయర్ ఖాజా సిరాజుద్దీన్‌కు ఆర్పీలు రాఖీ కట్టారు. ఐనవోలులోని అంబేద్కర్ విగ్రహానికి ధర్మ సమాజ్ పార్టీ(డీఎస్‌పీ) మండలాధ్యక్షుడు కొత్తూరి ప్రవీణ్ ఆధ్వర్యంలో మహిళలు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా మహిళ మాట్లాడుతూ.. మహిళలకు అడుగకముందే రక్షణ కల్పించింది అంబేద్కర్ అన్నయ్య మాత్రమే అన్నారు. మహిళ ఆస్తి హక్కు, రాజకీయ హక్కు, విద్య, ఉద్యోగ హక్కు, ఆత్మగౌరవంతో జీవించే హక్కులు కల్పించిన విషయం గుర్తు చేశారు. హనుమకొండ సుబేదారిలోని బాలికా సదనం విద్యార్థినులు పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝూకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. సదనం సూపరింటెండెంట్ కల్యాణి, జిల్లా బాలల పరిరక్షణ ఇన్‌చార్జి అధికారి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఆత్మకూరు మండలంలోని గూడెప్పాడ్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పిల్లలు, మహిళలు రాఖీ కట్టారు.

హనుమకొండ చౌరస్తా : ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి రాఖీ కడుతున్న మల్లికాంబ మనోవికాస కేంద్రం చిన్నారులు

హనుమకొండ : సీపీ అంబర్ కిశోర్ ఝూకు రాఖీలు కడుతున్న బాలికా సదనం విద్యార్థినులు

హనుమకొండ చౌరస్తా : మాజీ డిప్యూటీ మేయర్ సిరాజుద్దీన్‌కు రాఖీ కడుతున్న ఆర్పీలు

ఐనవోలు : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి రాఖీ కడుతున్న మహిళలు

భద్రకాళీ ఆలయంలో ముగిసిన పవిత్రోత్సవాలు

భద్రకాళీ అమ్మవారికి పవిత్ర ధారణ చేసిన అర్చకులు

వరంగల్, ఆగస్టు 19: నగరంలోని ప్రసిద్ధ భద్రకాళీ ఆలయంలో మూడు రోజులుగా సాగుతున్న పవిత్రోత్సవాలు ముగిశాయి. సోమవారం అర్చకులు పవిత్రోత్సవ క్రతువు మహా పూర్ణాహుతి జరిపారు. అనంతరం పవిత్ర ధారణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి దంపతులు భద్రకాళీ అమ్మవారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా అమ్మవారి దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి వచ్చారు.

రాఖీ రుద్రేశ్వరునిగా అలంకరణ

రాఖీ రుద్రేశ్వరునిగా అలంకరించి పూజలు చేస్తున్న గంగు ఉపేంద్రశర్మ

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 19 : చారిత్రక వేయిస్తంభాల రుద్రేశ్వరాలయంలో రాఖీ పౌర్ణమి, శివప్రీతికరమైన సోమవారం ఉదయం ఉత్తిష్ట గణపతికి హరిద్రాకుంకుమ విలేపనాభిషేకం, రుద్రేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో 51 కిలోల పెరుగన్నంతో రాఖీ రుద్రేశ్వరునిగా అలంకరించి, అన్నసూక్త మంత్రపఠనంతో మహాన్నపూజ వేదోక్తంగా నిర్వర్తించారు. ఏకాదశ దశ హారతులతో హారతి నిర్వర్తించి మహా మంత్రపుష్పం భక్తులకు దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేసినట్లు ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ తెలిపారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. షోలాపూర్, నాందేడ్ నుంచి భక్తులు తరలివచ్చారు. వైదిక కార్యక్రమాలు ఆలయ అర్చకులు మణికంఠశర్మ, ప్రణవ్, సందీప్‌శర్మ నిర్వహించారు. ఆలయ సిబ్బంది మధుకర్, రామకృష్ణ, రజిత, సుజాత, గరిగె అశోక్ సేవలందించారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కమిషనర్, అధికారులు

'ఎల్ఆర్ఎస్'పై బల్దియాలో వీడియో కాన్ఫరెన్స్

వరంగల్, ఆగస్టు 19 : మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్ ఎల్ఆర్ఎస్ పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై సోమవారం హైదరాబాద్ నుంచి మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో కమిషనర్ అశ్విని తానాజీ వాకడే బల్దియాలో చేపట్టిన అంశాలను వివరించారు. బల్దియా పరిధిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కరించేందుకు 3 విభాగాల అధికారులతో 12 బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. కాన్ఫరెన్స్‌లో ఇన్‌చార్జి సీపీ రవీంద్ర రాడ్‌కర్, సీఎంహెచ్‌వో రాజేశ్, హెచ్‌వో రమేశ్, టీపీఆర్‌వో కోలా రాజేశ్‌కుమార్ పాల్గొన్నారు.

రమేశ్‌కు రాష్ట్ర స్థాయి ఫొటోగ్రఫీ అవార్డు

మంత్రి శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డును తీసుకుంటున్న రమేశ్

ఆత్మకూరు, ఆగస్టు 19 : రాష్ట్ర ప్రభుత్వ ఐ అండ్ ఆర్ ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి ఫొటోగ్రఫీ పోటీల్లో మండలంలోని కటాక్షపురం గ్రామానికి చెందిన కుడుతాల రమేశ్ మూడో బహుమతి సాధించాడు. సోమవారం హైదరాబాద్‌లోని గ్రీన్‌పార్క్ హోటల్‌లో రమేశ్‌కు ఈ అవార్డును రాష్ట్ర రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సమాచార శాఖ కమిషనర్ హనుమంతరావు అవార్డును అందజేశారు.

హనుమకొండలోని ప్రైవేట్ దవాఖానలను సందర్శించి, జ్వరాల కేసుల నమోదును పరిశీలిస్తున్న వైద్య బృందాలు

సీజనల్ వ్యాధుల నమోదును పరిశీలించిన వైద్య బృందాలు

వరంగల్, ఆగస్టు 19 : సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా ప్రైవేట్ దవాఖానల్లో నమోదవుతున్న జ్వరాల కేసుల వివరాలను వైద్య ఆరోగ్య శాఖ బృందాలు పరిశీలించాయి. సోమవారం హనుమకొండలోని పలు ప్రైవేట్ ఆస్పత్రులను వైద్యులు సందర్శించి జ్వరాలు, ప్లేట్ లెట్స్ తగ్గుతున్న కేసుల వివరాలను సేకరించినట్లు ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో లలితాదేవీ తెలిపారు. వారంలో రెండు రోజులు ప్రభుత్వ హాస్పిటళ్లు, మరో రెండు రోజులు ప్రైవేట్ దవాఖానలను సందర్శించి జ్వరాల కేసుల నమోదు తీరు, ఎంతమంది అడ్మిట్ అవుతున్నారు. ప్లేట్ లెట్స్ లక్షలోపు ఉన్నవారు ఎంత ఉన్నారు. కేసుల నిర్ధారణ పరీక్షల తీరును వైద్యులు సమీక్ష చేస్తారని తెలిపారు. ర్యాపిడ్ కిట్‌తో పాజిటివ్ వస్తే ఎంజీఎం దవాఖాన ల్యాబ్‌కు పంపించాలని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు 28 డెంగీ కేసులు నమోదయ్యాయని, మలేరియా పాజిటివ్ కేసులు నమోదు కాలేదని తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రులను సందర్శించిన వారిలో డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయకుమార్, జిల్లా క్షయ నియంత్రణ అధికారి హిమబిందు, ఎన్‌సీడీ ప్రోగ్రాం ఇన్‌చార్జి ఇఫ్తకర్ అహ్మద్, ఎంహెచ్ఎన్ ఇన్‌చార్జి నాగరాజు ఉన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

నయీంనగర్, ఆగస్టు 19 : కోల్‌కతా నగరంలో విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్‌పై లైంగికదాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర